
సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా
Telugu News
Channel

| సంపుటి : 02 | సంచిక : 69 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | ఆదివారం | 29.06.2025 |
|---|---|---|---|---|



## 'కుల్లా' క్రమంలో భద్రకాళి అమ్మవారు

చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలోని పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంబరీ నవరాత్ర మహోత్సవాలు శనివారం మూడవ రోజుకు చేరుకున్నాయి. క్షీరాన్న నివేదన నీరాజన మంత్ర పుష్ప శాకంబరీ ఉత్సవ నిర్వహణలోని మూడో రోజు కార్యక్రమంలో భాగంగా అమ్మవారి దశ మహావిద్యలలోని కాళీ క్రమాన్ని, షోడశీ క్రమాన్ని అనుసరించి ఉదయం 'కుల్లా', సాయంకాలం 'నిత్యక్లిన్నా' గాను అమ్మవారిని అలంకరించి నవరాత్ర విశేష పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా ఆలయ ఈవో  శేషుభారతీ, ఆలయ సిబ్బంది, ధర్మకర్తల ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

- మన చౌరాస్తా, వరంగల్



## బడి బాట పట్టిన జనగామ కలెక్టర్

- జిల్లాలోని పాఠశాలలపై ప్రత్యేక నజర్
- భోజనం, సౌకర్యాలను పరిశీలించిన రిజ్వాన్ బాషా

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచేందుకు జిల్లా విద్యాశాఖ బడి బాట నిర్వహిస్తే.. ఇక విద్యార్థులకు అందుతున్న భోదన తీరు, వారి సామర్థ్యాలను అలాగే వారికి అందుతున్న పౌష్టికాహార నాణ్యతను పరిశీలించేందుకు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బడి బాట పట్టారు. ప్రభుత్వ పాఠశాల తనిఖీ, పర్యవేక్షణను షురూ చేశారు. గత విద్యా సంవత్సరంలో జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలల నిరంతర పర్యవేక్షణ, పరిశీలన, రివ్యూలతో పదో తరగతి పరీక్షల్లో జిల్లా రాష్ట్రస్థాయిలో ముందంజలో నిలబడిన విషయం తెలిసిందే.. ఈసారి మొదటి స్థానంలో జిల్లా ఉండేలా కలెక్టర్ విద్యా శాఖ అధికారులను సన్నద్ధం చేస్తున్నారు.

- మన చౌరాస్తా, జనగామ

2 లో



## ఎవరితో.. ఏం.. మాట్లాడుతున్నవ్..

3

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఫైర్



## నన్ను రెచ్చగొట్టొద్దు.. చావన్న భయంలేదు..

2

- కొండా మురళి సంచలన వ్యాఖ్యలు



## వైద్య పరంగా ఎలాంగి ఇబ్బందులు రావొద్దు

3

- వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ సంగీత

# చావంటే నాకు భయం లేదు

- **నా ఒంటిలో నాలుగు బుల్లెట్లు ఉన్నాయి**
- **కొండా మురళి సంచన వ్యాఖ్యలు**

హైదరాబాద్, మన చౌరాస్తా : మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ అంటే సంచన రాజకీయాలకు కెరాఫ్ చెప్పవచ్చు. వీరు ఏ పార్టీలో ఉన్నా ఆ పార్టీలో తమకంటూ ఓ ప్రత్యేక ఎజెండాతో ముందుకు సాగుతుంటారు. సొంత పార్టీలోని నేతలను, అధిష్టానాన్ని సైతం లెక్క చేయకుండా ముందుకు వెళ్తుంటారు. ప్రస్తుతం ఆధికార కాంగ్రెస్ పార్టీలో ఉన్న వీరు ఇటీవల సొంత పార్టీ నేతలపై చేసిన వ్యాఖ్యలు రాజకీయం దూమారం రేపాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన సొంత పార్టీ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కొండా బహిరంగంగా వ్యాఖ్యలు విమర్శలకు దారిసింది. అయితే ఆ వ్యాఖ్యలను సమర్థిస్తూ మంత్రి కొండా సురేఖ సైతం మాట్లాడడం పార్టీలోని నేతలకు మింగుడు పడడం లేదు. ఒక సీనియర్ నేతగా ఉన్న కొండా తోటి లీడర్లపై విమర్శలు చేయడం, తన కూతురు రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తుందని ప్రకటించడం పార్టీ అంతర్గత కుమ్ములాటకు దారితీంది.ఈ నేపథ్యంలో ఉమ్మడి వరంగల్‌లోని నేతలు కొండా దంపతుల వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు. వారంతా సమావేశమై కొండా దంపతులపై హైకమాండ్‌కు ఫిర్యాదు చేశారు. అయితే కొండా దంపతులు చేసిన వ్యాఖ్యలపై పీసీసీ సైతం స్పందించింది. వారిని వివరణ ఇవ్వాలని కొండాకు పీసీసీ క్రమశిక్షణ కమిటీ పిలుపునిచ్చింది. ఈ క్రమంలో శనివారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి అధ్యక్షత జరిగిన సమావేశంలో కొండా మురళి హాజరై వివరణ ఇచ్చారు. ఉమ్మడి వరంగల్‌లోని జరుతున్న రాజకీయాలపై దాదాపు 15 పేజీల నివేదికను అందజేశారు. అనంతరం బయటకు వచ్చిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ మరో మారు సంచలన వ్యాఖ్యలు చేశారు.. 'నన్ను ఎవరూ రెచ్చగొట్టుద్దు.. నేను ఎవరికీ భయపడను.. చావును సైతం లెక్క చేయను.. నా ఒంట్లో ఇంకా నాలుగు బెట్లు ఉన్నాయి..' అంటూ సంచలన కామెంట్లు చేశారు.





# విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలి

## జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా



**జనగామ, మన చౌరాస్తా :** ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే చదువుపై మరింత శ్రద్ధ పెరుగుతుందని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు. శనివారం లింగాలగణపురం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, తెలంగాణ మోడల్ స్కూల్‌ను కలెక్టర్ రిజ్వాన్ సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. అనంతరం వారితో మాట్లాడుతూ మెనూపై వారి ఇష్ట ఇష్టాలను అడిగి తెలుసుకున్నారు. కుందారం విద్యార్థిని తాను కేజీబీవీలో విద్య బాగుందని తెలుసుకొని 6వ తరగతిలో చేరడం జరిగిందని కలెక్టర్‌కు వివరించారు. విద్యార్థులు తృప్తిగా భోజనం చేయాలంటే ప్రతిరోజు కూరగాయలు మారుస్తూ, వారు ఎక్కువగా ఇష్టపడే కూరగాయల్ని వండించాలని నిర్వాహకులకు సూచించారు. స్టోర్ రూమ్‌ను తనిఖీ చేసి కోడి గుడ్ల బరువును పరిశీలించారు. అదేవిధంగా పల్లీల నాణ్యత, ఆయిల్ ప్యాకెట్ తయారీ తేదీలను పరిశీలిస్తూ, వస్తువులను దిగుమతి చేసుకున్నప్పుడు పరిశీలించి తీసుకోవాలన్నారు. ఫైర్ యంత్రాలపై ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులకు కూడా శిక్షణ ఇవ్వాలన్నారు. తదనంతరం మోడల్ స్కూల్ ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకుంటూ విద్య ఉపాధి మార్గంగా ఉండేలా ఎంపిక చేసుకునేలా ఉపాధ్యాయులు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గదర్శకులు అవ్వాలన్నారు. ఉపాధ్యాయులు సదానందం తన కూతురును ఇదే స్కూల్లో చేర్పించానని కలెక్టర్‌కు తెలియపరచగా కలెక్టర్ అభినందిస్తూ తోటి ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా నిలుస్తారన్నారు. మోడల్ స్కూల్ ఆవరణ ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ రవీందర్, విద్యాశాఖ అధికారి భోజయ్య, కేజీబీవీ ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, మోడల్ స్కూల్ ఇన్‌చార్జి సుధాకర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.






# మహిళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అమ్మవారికి ఆషాఢ బోనం



**హైదరాబాద్, మన చౌరాస్తా :** రాష్ట్ర వ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరిగే ఆషాఢ మాస లష్కర్ బోనాల సందర్భంగా మహిళా కాంగ్రెస్ అధ్వర్యంలో అమ్మవారికి బోనం సమర్పించాలని నిర్ణయం తీసుకున్నట్టు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగలి సునీత రావు స్పష్టం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని 8 జులై 2025 మంగళవారం రోజున జరుపుతున్నట్లు తెలిపారు. శనివారం గాంధీ భవన్ లో జరిగిన మహిళా కాంగ్రెస్ సమావేశం లో పాల్గొని మాట్లాడారు. ఈ బోనాల పండుగకు మహిళా కాంగ్రెస్ సోదరీమణులు పెద్ద సంఖ్య హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# జైన రమేష్‌కు గౌరవ డాక్టరేట్

- **ఎడ్యుకేషన్, సోషల్ సర్వీస్ కేటగిరిలో గుర్తింపు**



**జనగామ, మన చౌరాస్తా :** స్వచ్ఛంద సేవ సంస్థల్లో సభ్యత్వాన్ని కలిగి వాటి ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేసిన జనగామకు చెందిన జైన రమేష్‌కు గౌరవ డాక్టరేట్ లభించింది. ఆయన సేవలను గుర్తించి గుడ్ న్యూస్, డే స్ప్రింగ్ థియలాజికల్ యూనివర్సిటీ న్యూయార్క్ టెక్సాస్ (usa) అనుబంధ సంస్థ గాడ్ సన్ హోలీ తియలాజికల్ యూనివర్సిటీ వారు ఎడ్యుకేషన్, సోషల్ సర్వీస్ కేటగిరిలో రమేశ్‌ను గౌరవ డాక్టరేట్ ను ఎంపిక చేశారు.

### పలు సేవా కార్యక్రమాలు..

ఆర్య వైశ్య మహాసభ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరోనా విపత్తులో రమేష్ తన సొంత డబ్బులు రూ.3 లక్షలతో ఎంతో మందికి నిత్యవసర సరుకులను అందించారు. సుమారు 50 ప్రభుత్వ పాఠశాలలకు పుస్తకాలు క్రీడా సామాగ్రిని, బీరువాలు, కుర్చీలు, ఫ్యాన్స్, స్కూల్ బ్యాగ్స్ అందించారు. లయన్స్ క్లబ్ సభ్యుడిగా వివిధ ప్రాంతాలలో ఉచిత ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి ఎంతోమందికి మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షలు, లివర్ పరీక్షలు, బోన్ పరీక్షలు, గుండె పరీక్షలు పలు రకాలైన ఆరోగ్య పరీక్షలను నిర్వహించి ఉచిత సేవలందించారు. ఆధ్యాత్మికంగా పలు ఆలయాలకు తనవంతు బాధ్యతగా విరాళాలు అందించి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. పేద ఆర్య వైశ్య కాలేజీ విద్యార్థులకు అవసరమగు వారికి సహకారం అందించి సాయం చేశారు. అదేవిధంగా గత సంవత్సరం(2023-24) లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్‌గా తనవంతు బాధ్యతగా జనగామలోని ఉన్న మాతా శిశు సంక్షేమ కేంద్రం ఛంపక్ హిల్స్ వద్ద తన బంధువులు, మిత్రులు, ఆర్య వైశ్యలు లయన్స్ సభ్యులు అందరి సహాయ సహకారాలతో నిరంతరాయంగా 365 రోజులు సుమారు రోజు 300 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు.

ఇలాంటి ఆయన సేవలను గుర్తించి ప్రముఖ గుడ్ న్యూస్, డే స్ప్రింగ్ థియలాజికల్ యూనివర్సిటీ న్యూయార్క్ టెక్సాస్ (usa) అనుబంధ సంస్థ గాడ్ సన్ హోలీ తియలాజికల్ యూనివర్సిటీ ఎడ్యుకేషన్, సోషల్ సర్వీస్ కేటగిరిలో రమేష్‌ను గౌరవ డాక్టరేట్ కు ఎంపిక చేసారు. ఆగస్టు 8న రమేష్ ఈ అవార్డును అందుకోనున్నారు. రమేష్‌కు గౌరవ డాక్టరేట్ రావడంతో ఆయన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో పలువరు రాజకీయ నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు.



# వరంగల్ ఏఎస్పీగా శుభం

వరంగల్, మన చౌరాస్తా : వరంగల్ డివిజన్ నూతన ఎస్పీగా నాగరాలే శుభం ప్రకాష్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వరంగల్ డివిజన్ అధికారులు నూతన ఏఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పాగుచ్చాలను అందజేసి అభినందనలు తెలిపారు.

# వైద్య పరంగా ఇబ్బందులు రాకుండా చూడాలి

- **మెడికల్ కాలేజీ నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయాలి**
- **రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ సర్వే సంగీత**

**జనగామ, మన చౌరాస్తా :** జాతీయ మెడికల్ కమిషన్ మార్గదర్శకాల మేరకు జిల్లాకు విచ్చేసిన వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ సర్వే సంగీత సత్యనారాయణ ఎంసీహెచ్‌లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి సంబంధిత వైద్య, ఇంజినీరింగ్ అధికారులతో సమావేశమయ్యారు. జిల్లాలోని వైద్య సేవల నిర్వహణను అడిగితె



లుసుకున్నారు. అదే విధంగా మెడికల్ కళాశాల తరగతుల నిర్వహణ, మెడికల్ కళాశాల నిర్మాణ పనులతో పాటు వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల వసతుల కల్పన ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య సేవలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టి మెడికల్ కళాశాల తరగతులను నిర్వహించాలన్నారు. అనంతరం మెడికల్ కళాశాల పనులను పరిశీలించారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాలల నోడల్ అధికారి మోహన్ దాస్, జనగామ మెడికల్ ప్రిన్సిపాల్ గోపాల్ రావు, జిల్లా వైద్య శాఖ అధికారి మల్లిఖార్జునరావు, ఇంజనీరింగ్ అధికారులు ప్రసాద్, శ్రీధర్ రెడ్డి, డీఈలు రాజేందర్, రాజశేఖర్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.





# ఎవరితో మాట్లాడుతున్నావ్.. ఏం మాట్లాడుతున్నావమ్మా!

- **టీచర్‌పై ప్రభుత్వ విప్ బీర్ల ఫైర్**
- **మధ్యాహ్న భోజనం సరిగా ఉండాలని ఆదేశాలు**

**యాదాద్రి, మన చౌరాస్తా :** యాదగిరి గుట్టలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శనివారం ఆస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నం సమయంలో వెళ్లిన ఆయన పాఠశాలలో వండిన భోజనాన్ని చూసి ఒకింత అవాక్కైయారు. కూర బాగోలేదని విద్యార్థులు చెప్పడంతో వంట మనుషులు, మధ్యాహ్నభోజన ఇంచార్జి టీచర్‌ను పిలిచి వంటలపై ఆరా తీశారు. 'ఎంటమ్మా ఈ కూర.. పిల్లలు బాగాలేదని చెబుతున్నారు కదా..' అని ప్రశ్నించారు. సదరు టీచర్ వేలు చుపుతూ బీర్ల అయిలయ్యకు సమాధానం ఇచ్చింది. దీంతో ఒక్కసారిగా అసహనానికి గురైన అయిలయ్య 'ఏం మాట్లడుతున్నావ్.. ఎవరితో మాట్లాడుతున్నావమ్మా.. పిల్లలకు మంచి భోజనం పెట్టాలి గానీ ఇదేందమ్మా..' అని ఫైర్ అయ్యారు. అనంతరం



క్లాస్ రూమ్‌లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడి టీచర్లు రెగ్యులర్ గా వస్తున్నారా? చదువు ఎలా చెపుతున్నారు.. అని అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలు ఉన్నాయని విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలుపగా సొంత నిధులతో వాటి మరమ్మతులు చేయిస్తానని హామీ ఇచ్చారు. కాగా, దురుసుగా మాట్లాడిన టీచర్ పై ఎమ్మెల్యే అయిలయ్య ఉన్నతాధికారులు దృష్టికి తీసుకొని వెళ్లి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# జనగామ ప్రాంతం చెరువుల, కుంటలు నింపాలి

**రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చందునాయక్**

**జనగామ, మన చౌరాస్తా :** గోదావరి జలాలు లిఫ్టింగ్ చేసి దేవాదుల ప్రాజెక్టు ద్వారా జనగామ ప్రాంతంలోని చెరువులు, కుంటలు నింపి రైతులకు సాగునీరు అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య అధ్యక్షతన శనివారం ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా చందు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గోదావరి జలాలను సముద్రంలో నీటిని విడుదల చేస్తున్నదని, ఆ నీటిని ప్రభుత్వం లిఫ్టింగ్ చేసి దేవాదుల ప్రాజెక్టు ద్వారా జనగామ ప్రాంతానికి సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మంగ బీరయ్య, మాచర్ల సారయ్య, రామావత్ మీట్యా నాయక్, జిల్లా కమిటీ సభ్యులు నక్క యాకయ్య, పయ్యావుల బిక్షపతి, ఉర్సుల కుమార్, బండ కింది బాల నారాయణ, కాసాని పుల్లయ్య, బోడ రాములు, సీనియర్ నాయకులు గురజాల లక్ష్మీ నరసింహారెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జులై 1న ఉచిత వైద్య శిబిరం

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జులై 1న డాక్టర్స్ డే సందర్భంగా చేర్యాల పట్టణ కేంద్రంలో పోలీసులు, జర్నలిస్టులు, మున్సిపల్ సిబ్బందితో పాటు కుటుంబ సభ్యులకు గుండెకు సంబంధించిన పరీక్షలను ఉచితంగా చేయనున్నట్లు సీడీఏ అధ్యక్షుడు డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో అనుభవజ్ఞులైన కార్డియాలజీ డాక్టర్లతో స్థానిక అక్షర హాస్పిటల్ లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సామాజిక శ్రేయస్సు లక్ష్యంగా సీడీఏ పనిచేస్తుందన్నారు. ఈ సమావేశంలో సీడీఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రఘునందన్ రానా, ఉపాధ్యక్షుడు ఏడెల్లి సంతోష్, డాక్టర్ దయానంద్ శ్రీవాత్సవ, శివ,ప్రణీత్, అనంత కుమారు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పల్లాకు పలువురి పరామర్శ

**జనగామ/చేర్యాల/బచ్చన్నపేట, మన చౌరాస్తా :** ప్రమాదవశాత్తు గాయపడిన చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జిల్లా చెందిన పలువురు నాయకులు శనివారం పరామర్శించారు. మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్, సీనియర్ నాయకులు నర్సయ్య పంతులు గురువయ్య గౌడ్, ఎండీ మాజీద్, రఘు ఠాకూర్, సౌడా మహేష్, మధు సూదన్ తదితరులు పల్లా నివాసానికి వెళ్లి పరామర్శించారు. వీరితో పాటు బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి ఉడుగుల నర్సింహులు, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ ఆధ్వర్యంలో పోతిరెడ్డిపల్లి గ్రామ నాయకులు పల్లాను పరామర్శించారు. అలాగే



బచ్చనపేట నుంచి జనగామ జిల్లా రైతు బందు సమితి మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, మండల అధ్యక్షుడు బోడిగం చంద్రారెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు హైదరాబాద్ వెళ్లి పల్లాను పరామర్శించారు.





# హరిహరవీరమల్లు ఆలస్యం..అభిమానుల్లో అసహనం

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, నిధి అగర్వాల్ హీరోయిన్‌గా, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'హరిహర వీరమల్లు'. ఈ చిత్రం పై అభిమానులు ఏ స్థాయిలో ఆశలు పెట్టుకున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కానీ ఆ అంచనాలకు మేకర్స్ అనుగుణంగా స్పందించకపోవడంపై అభిమానుల్లో అసంతృప్తి పెరిగిపోతోంది. ఇప్పటికే చాలా కాలం క్రితమే షూటింగ్ పూర్తి అయినప్పటికీ, చిత్ర బృందం నుంచి సరైన అప్డేట్స్ లేకపోవడం అభిమానులకు తీవ్ర నిరాశ కలిగిస్తోంది. ముఖ్యంగా, ఈ వారం ట్రైలర్‌కు సంబంధించి అప్డేట్ వస్తుందని ప్రకటించినప్పటికీ, అది ఇప్పటివరకు విడుదల కాలేదు. వారం ముగియబోతున్నా కూడా కనీసం ఒక టీజర్, పోస్టర్, గ్లింప్స్ లాంటి ఏదైనా చిన్న హింట్ ఇవ్వకుండా, పూర్తిగా నిశ్శబ్దంగా ఉండిపోవడం వలన ఫ్యాన్స్ నిరాశకు లోనవుతు న్నారు. దీంతో చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా కూడా ప్రమోషన్ పరంగా ఏమీ చేయకపోవడాన్ని అభిమానులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. సినిమా రిలీజ్‌ను మళ్లీ మళ్లీ వాయిదా వేయడమే కాదు, ఇప్పుడు ట్రైలర్ అప్డేట్స్ విషయంలో కూడా అజాగ్రత్తగా వ్యవహరించడం అభిమానులకు నిజమైన 'వర్స్ట్ ఎక్స్‌పీరియన్స్'గా మారుతోంది. ఇప్పటికే సినిమా ఎన్నోసారి వాయిదా పడిరది. పవన్ కళ్యాణ్ షూటింగ్ పూర్తి చేసినప్పటికీ సినిమా విడుదలపై ఇప్పటికీ స్పష్టత లేకపోవడం, దానికి తోడు తాజా ట్రైలర్ అప్డేట్ విషయంలోనూ స్పష్టత లేకుండా మేకర్స్ వ్యవహరించడం వల్ల ఫ్యాన్స్ ఆగ్రహంగా ఉన్నారు. మొత్తంగా చూస్తే, 'హరిహర వీరమల్లు'పై ఉన్న హైప్‌ను సద్వినియోగం చేసుకోవడంలో చిత్రబృందం పూర్తిగా విఫలమైందని చెప్పాలి. ఎంత భారీ బ్జడెట్, స్టార్ కాస్ట్ ఉన్నా.. ఇలా అప్డేట్ లు లేకుండా డిజప్పాయింట్ చేయడం అభిమానులకు నిజంగా బాధ కలిగించే విషయం.








# విజ్జూ..నువ్వు గర్వపడేలా చేస్తా..

## మైసాపై నటి రష్మిక ఆసక్తిక పోస్ట్

విజయ్ దేవరకొండతో రష్మిక డేటింగ్ అంటూ కొన్నేళ్లుగా రూమర్లు వస్తున్నా వీరు మాత్రం స్పందించ ట్లేదు. ఎప్పటికప్పుడు అడ్డంగా దొరికిపోతూనే ఉన్నారు. తాజాగా రష్మిక చేసిన పోస్టు వీరిద్దరి డేటింగ్ ను కన్ఫర్మ్ చేసేలా ఉంది. రష్మిక తన మైసా సినిమాను అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. ఈ మూవీకి స్టార్ హీరోలు విషెస్ చెబుతున్నారు. తాజాగా విజయ్ దేవరకొండ కూడా ఆమెకు కంగ్రాట్స్ చెబుతూ విషెస్ చెప్పారు. ఇది అద్భుతంగా ఉంటుంది అని ఇన్ స్టా స్టోరీలో పోస్ట్ చేశాడు. దానికి రష్మిక విజయ్ దేవరకొండను ఉద్దేశిస్తూ రిప్లై ఇచ్చింది. 'విజ్జూ ఈ సినిమాతో నిన్ను గర్వపడేలా చేస్తానని మాటిస్తున్నా' అంటూ లవ్ ఎమోజీతో రిప్లై ఇచ్చింది. ఆమె చేసిన ఈ పోస్టు కాస్త వైరల్ అవుతోంది. విజయ్ దేవరకొండను విజ్జూ అంటూ పిలవడం అందరికీ ఆశ్చర్యంగా అనిపిస్తోంది. ఆమె పోస్టు చూసిన వారందరికీ.. ఆమె విజయ్ ను లవ్ చేస్తోందని కన్ఫర్మ్ చేసినట్టే అంటున్నారు. విజయ్ గర్వపడేలా చేయాల్సిన అవసరం ఆమెకు ఏముంది. వీరిద్దరి మధ్య ఏదో ఉంటేనే కదా ఇలాంటి రిప్లై ఇస్తుంది అని అంటున్నారు. ఏదేమైనా రష్మిక, విజయ్ తమ రిలేషన్ ను ప్రకటించకుండా.. చేయాల్సినవన్నీ చేసేస్తున్నారు. ప్రస్తుతం రష్మిక వరుస సినిమాలతో బిజీగా ఉంది. ఇలాంటి టైమ్ లో లేడీ ఓరియెంటెడ్ సినిమాను చేయడం అందరికీ ఆశ్చర్యంగా అనిపిస్తోంది. ఈ సినిమాలో వయొలెంటిక్ పాత్రలో రష్మిక నటిస్తున్నట్టు తెలుస్తోంది.

